శ్రీ శోభన వర్షం ఉగాది పంచాంగ పఠనము

కల్యాది గతాబ్దములు 5124



చంగు ర బు	శు రా		కు
శ	వర్ష లగ్నం 21-Mar-23		
	రా.10-53		
	లగ్నం	కే	

శ్లో॥ ఏకదంతం మహాకాయం లంబోదరగజాననం ।
విఘ్ననాశకరం దేవం హేరంబం ప్రణమామ్యహం ॥
అనంతవిభవాయైవ పరేశాం పరరూపిణే ।
శివపుత్రాయ దేవాయ గుహాగ్రజాయ తే నమః ॥

శ్లో॥ కామాక్షీ కరుణారూపం కామకోటిజగద్గురుమ్ ।
చిన్మూర్తిం కలయే చిత్తే శఙ్కరాచార్యమవ్యయమ్ ॥

శ్లో॥ అపారకరుణాసింధుం జ్ఞానదం శాంతరూపిణమ్ ।
శ్రీచంద్రశేఖరగురుం ప్రణమామి ముదాఽన్వహమ్ ॥

శ్లో॥ పరిత్యజ్య మౌనం వటాధఃస్థితిం చ వ్రజన్ భారతస్య ప్రదేశాత్ ప్రదేశం ।
మధుస్యందివాచా జనాన్ ధర్మమార్గే నయన్ శ్రీజయేంద్రో గురుర్భాతిచిత్తే ॥

శ్లో॥ నమామః శంకరాన్వాఖ్యవిజయేంద్రసరస్వతీమ్ ।
శ్రీగురుం శిష్టమార్గానునేతారం సన్మతిప్రదమ్ ॥

స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం న్యాయేన మార్గేన మహీం మహీశాః ।
గో బ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం లోకాస్సమస్తా స్సుఖినో భవంతు ॥
॥ సర్వేషాం సమస్త సన్మంగళాని భవంతు శ్రీ శుభమస్తు ॥

పంచాంగ శ్రవణ ఫలమ్

వేదాంగం అగ్ర్యం అఖిలం జ్యోతిషాం గతికారణం। ఆరాధయన్నివస్వంతం తపస్తేపే సుదుశ్చరం ॥

వికలానాం కలా షష్ట్యా తత్ షష్ట్యా భాగ ఉచ్యతే। తత్త్రింశతా భవేద్రాశిర్భగణో ద్వాదశైవ తే ॥

తిథివారకరణయోగనక్షత్రాణి పంచాంగాని భవంతి। అస్మిన్ భారతదేశే హైందవాః వేశేషతయా శుభాశుభకార్యేషు పంచాంగానాం ఉపయోగం కుర్వంతి।

తిథేశ్చ శ్రియమాప్నోతి వారాదాయుష్యవర్ధనం। నక్షత్రాత్ హరతేపాపం యోగాత్ రోగనివారణం ॥ కరణాత్ కార్యసిద్ధిఃస్యాత్ పంచాంగఫలముత్తమం। ఏతేషాం శ్రవణాన్నిత్యం గంగాస్నానఫలంభవేత్

ప్రతినిత్యం ఏతేషాం శ్రవణేన గంగాస్నానఫలం లభ్యతే ఇతి పూర్వికాణాం విద్వత్తల్లజానాం ఆశయః। ప్రత్యేకస్య అంగస్య శ్రవణేన కాని కాని ఫలాని లభ్యంతే ఇత్యపి అస్మిన్ శ్లోకే వర్ణితం దృశ్యతే। **తిథేః** శ్రవణేన శ్రియమాప్నోతి। **వారాత్** ఆయుష్యవర్ధనం భవతి। **నక్షత్రాత్** పాపం హరతి। **యోగాత్** రోగనివారణం భవతి। **కరణాత్** కార్యసిద్ధిః భవతి। ఏవం పంచాంగానాం శ్రవణేన ఉత్తమోత్తమఫలాని లభ్యంతే శుక్లపక్షస్య (15) పంచదశ తిథయః. కృష్ణపక్షస్య (15) పంచదశ తిథయః

భానుశ్చ సోమవారశ్చ మంగళో బుధసంజ్ఞకః। బృహస్పతిశ్శుక్రశనీ సప్తవారాః ప్రకీర్తితాః ఇతి సప్తవాసరాః సంతి ॥

1.అశ్వినీ, 2.అపభరణీ, 3.కృత్తికా, 4.రోహిణీ 5.మృగశీర్షా, 6.ఆర్ద్రా, 7.పునర్వసూ, 8. పుష్యః, 9.ఆశ్రేషా, 10. మఘా, 11.పూర్వఫల్గునీ, 12.ఉత్తరఫల్గునీ, 13.హస్తా, 14.చిత్రా, 15.స్వాతీ, 16.విశాఖా, 17.అనురాధా, 18.జ్యేష్ఠా 19.మూలా, 20.పూర్వాషాఢా, 21.ఉత్తరాషాఢా, 22.శ్రవణా, 23.శ్రవిష్ఠా, 24.శతతారా, 25.పూర్వప్రోష్ఠపదా, 26.ఉత్తరప్రోష్ఠపదా, 27.రేవతీ **ఇతి సప్తవింశతి నక్షత్రాణి భవంతి ॥**

1.విష్కంభః, 2.ప్రీతిః, 3.ఆయుష్మాన్, 4.సౌభాగ్యః, 5.శోభనః, 6.అతిగండః, 7.సుకర్మా, 8.ధృతిః, 9.శూలః, 10.గండః, 11.వృద్ధిః, 12.ధ్రువః, 13.వ్యాఘాతః, 14.హర్షణః, 15.వజ్రః, 16.సిద్ధిః, 17.వ్యతీపాతః, 18.వరీయాన్, 19.పరిఘః, 20.శివః, 21.సిద్ధః 22.సాధ్యః 23.శుభః, 24.శుక్లః, 25.బ్రహ్మా, 26.ఐంద్రః, 27.వైధృతిః **ఇత్యేతే సప్తవింశతియోగాః విజ్ఞేయాః భవంతి ॥**

బవశ్చ బాలవశ్చైవ కౌలవస్తైతిలస్తథా। గరశ్చ వణిజశ్చాపి విష్టిశ్చ శకునిస్తథా। చతుష్పాచ్చాపి నాగశ్చ కింస్తుఘ్ను ఇతి కీర్తితం ॥ ఇతి ఏకాదశ కరణాః సంతి ॥

ప్రియ వీక్షకులకు! స్వస్తి శ్రీ చాంద్రమాన వ్యవహారిక శ్రీ శోభన నామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమీ బుధవారం తెలుగువారి ఉగాది పండుగ సందర్భంగా ఆంధ్రామృత పాఠకులైన మీ అందరికీ, యావత్ తెలుగు ప్రజానికానికి, యావద్భారతీయులకూ, యావజ్జనానికీ ముందుగా **ఉగాది** శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఆదౌ కాలం పరిక్షేత తతః కర్మాణి సాధయేత్ ॥

ముందుగా కాలాన్ని తెలుసుకుని పనులలో విజయాన్ని సాధించవలెనని శాస్త్ర వచనము. అట్టి కాలమును గణించుటకు మన పూర్వులు ఏర్పాటు చేసినదే పంచాంగము.

శ్లో:-   తిథిర్వారంచ నక్షత్రం యోగః కరణ మేవచ । పంచాంగమితి విఖ్యాతం లోకోయం కర్మ సాధనం ॥

తిథి, వార, నక్షత్ర, యోగ, కరణములు అను ఈ ఐదు అంగములు కలిగియున్నది పంచాంగము. కర్మసాధకులగు లౌకికులకు, అందరికీ అత్యంత ఆవశ్యకము.

భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు అద్భుతమైన వైజ్ఞానిక సత్యాలకు సాక్షీభూతాలు. ౩

విశ్వజననీయమైన ప్రేమ తత్వంతో అద్భుతమైన వైజ్ఞానిక సత్యాలను ఆవిష్కరించడం భారతీయ ధర్మము యొక్క ప్రత్యేకత. ఈ ధర్మాన్ని పరిరక్షించి, విశ్వమానవ సౌభ్రాతృత్వమును స్థాపించుటయే మన భారతీయ సంస్కృతి.

మన పండుగలు మన సంస్కృతికి దర్పణాలు . ఈ పండుగలు హైందవ సంస్కృతికి చిహ్నాలు. **ఇందులో ముఖ్యమైనది ఉగాది.**

ప్రకృతితో ముడిపడిన ఈ పండుగ ప్రతి జీవికి చైతన్యంతో కూడిన ఆనందాన్ని, ఉల్లాసాన్ని కల్గించుతుంది.

క్రొత్త మార్పులను, నూతన ఆనందాన్ని తెస్తుంది ఉగాది. ప్రతి మానవుడు ఎదురు చూచే మంచి మార్పు కలిగించే సమయమే **'ఉగాది'. ఉగస్య ఆది: ఉగాది:** – "ఉగ" అనగా నక్షత్ర గమనము – జన్మ – ఆయుష్షు అని అర్థాలు. వీటికి 'ఆది' 'ఉగాది'. అనగా ప్రపంచము యొక్క జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయినది.

'యుగము' అనగా రెండు లేక జంట అని కూడా అర్థము. ఉత్తరాయణ, దక్షిణాయనము లనబడే ఆయన ద్వయ సంయుతం 'యుగం' (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయింది. అదే సంవత్సరాది.

శ్లోః- చైత్రే మాసి జగత్ బ్రహ్మ ససర్జ ప్రథమేహని । వత్సరాదౌ వసంతౌదౌ రవి రాద్యే తథైవచ!

విధాతయైన బ్రహ్మదేవులవారు తన సృష్టి కార్యక్రమాన్ని 60 సంవత్సరాల్లోని మొదటిదైన ప్రభవనామ సంవత్సరం, 12 మాసాల్లో మొదటిదైన చైత్రమాసం, ఆరు ఋతువుల్లో మొదటిదైన వసంతఋతువు, వారాల్లో ఆదివారం, 30 తిథుల్లో ప్రథమాతిథి, 27 నక్షత్రాల్లో మొదటిదైన అశ్వినీ, ఇలా అన్ని మొదటి అయిన కాలంలో ప్రపంచాన్ని సృష్టించారు.

ఈ ఉగాది పండుగ మనందరికీ ప్రధానమైన పండుగ. ఇంత విశేషమైన ఉగాది రోజున చేయవలసిన విధులు

శ్లోః- అబ్దాదౌ ప్రాతరుత్థాయ మంగళ స్నానమాచరేత్ । వస్త్రైరాభరణైర్దేహమలంకృత్య తతః శుచిః ॥
నవగ్రహాంశ్చ, పంచాంగం, శ్రీ గణేశంచ, భారతీం । దైవజ్ఞమపి సంపూజ్య స్వాన్వయస్య పురోహితః ॥
నత్వా కాలాత్మకం సూర్యం, పంచాంగం గణితోత్తమం । తిథిర్వారాదికం సర్వం శృణుయాత్తత్ఫలంచవై ॥

ఉగాదినాడు వేకువ జామునే లేచి, మంగళస్నానము చేసి, నూతన వస్త్రములను, ఆభరణములను ధరించి. శుచిగా నవగ్రహములను, పంచాంగమును, గణేశుని, సరస్వతిని, దైవజ్ఞుని, పురోహితుని, కాలాత్ముడగు సూర్యుని పూజించి, పంచాంగ ఫలం వినవలెను.

ఉగాదినాడు **నింబకుసుమ భక్షణం** చేయాలి. అదే వేప పూవు పచ్చడి. దానిలో షడ్రుచులు మేళవింప బడతాయి. అవి.

నింబ, గుడ, లవణ, ఆమ్ల, జీరక, చూతములు.

ఆరోగ్యం నయతీతి 'నింబః' - అనగా ఆరోగ్యము నిచ్చునది. **వేప**
గుడతి రక్షతీతి 'గుడం' - అంటే రక్షించునది. **బెల్లం**
లునాతివాతం జాడ్యంవా 'లవణం' - అంటేవాత జాడ్యములను పారద్రోలునది. **ఉప్పు**
సహస్రరోగాన్ విధ్యతే ఇతి 'సహస్రవేధీ' - అంటే అనేక రోగములఎఱుక కలది. **చింతపండు**
జీర్యతే అన్నమనే నేతి 'జీరకః' - అంటే ఆహారమును జీర్ణము చేయునది. **జీలకర్ర**
సహకారయతి మేళయతిస్త్రి 'సహకారః' - అంటే మేళవింపు చేయునది. **మామిడి.**

శ్లోః- శతాయుర్వజ్ర దేహాయ, సర్వసంపత్కరాయచ । సర్వారిష్ట వినాశాయ, నింబ కందళ భక్షణా ॥

పై శ్లోకమును పఠిస్తూ షడ్రసోపేతమైన ఈ ఉగాది పచ్చడి తినవలెను.

శ్రీకల్యాణ గుణావహం, రిపుహరం, దుస్స్వప్న దోషాపహమ్ । గంగాస్నాన విశేష పుణ్యఫలదం, గోదాన తుల్యం నృణామ్ ।
ఆయుర్వృద్ధిద ముత్తమం, శుభకరం, సంతాన సంపత్ప్రదమ్ । నానాకర్మ సుసాధనం, సముచితం పంచాంగమాకర్ణ్యతామ్ ॥

శ్లోః- తిథేశ్చ శ్రియమాప్నోతి - వారా దాయుష్య వర్ధనం । నక్షత్రాత్ హరతే పాపం, - యోగాద్రోగ నివారణం ।
కరణాత్ కార్య సిద్ధిశ్చ. - పంచాంగ ఫలముత్తమమ్ । కాలవిత్ కర్మకృత్ ధీమాన్ - దేవతానుగ్రహం లభేత్ ॥

పంచాంగ శ్రవణము చేయు వారికి తిథి వలన సంపద, వారము వలన ఆయుష్షు కలుగును. నక్షత్రము వలన పాప హరణము, యోగము వలన రోగ నివారణ, కరణము వలన కార్య సిద్ధి సంభవించును. కనుక కాలము తెలిసి కర్మలు చేయువారు భగవదనుగ్రహము పొందుదురు. మరియు,

కన్యావనీ కాంచన దిగ్గజానాం గవాం సహస్రం సతతం ద్విజేభ్యః । దత్వా ఫలం యల్లభతే మనుష్య తత్తత్ఫలం యజ్ఞ ఫలం సమృద్ధం.
ఆయుర్వృద్ధిం పుత్ర పౌత్రాభి వృద్ధిం । నిత్యారోగ్యం సంపదంచానపాయీమ్ ।
అచ్ఛిన్నానాముత్సవానామవాప్తిం । యతం త్యేతే వత్సరాధీశ ముఖ్యాః ॥

కన్య, భూమి, బంగారము, ఏనుగులు,ఆవులు మొదలగునవి వేయింటిని ఉత్తములకు దానము చేసినంత ఫలము పంచాంగము యొక్క వత్సర ఫలము విన్నంత మాత్రముననే వచ్చును. ఆయుర్వృద్ధి, పుత్ర పౌత్రాభివృద్ధి, ఆరోగ్యాన్ని, సంపదను, కళ్యాణ మహోత్సవాలను సుఖ శాంతులను ఈ సంవత్సరాధీశులు ఇచ్చుచున్నారు.

ఆరోగ్యం పద్మబంధుర్వితరతు సతతం సంపదం శీతరోచిః భూలాభం భూమిపుత్రస్సకలగుణయుతాం వాగ్విభూతిం చ సౌమ్యః
సౌభాగ్యం దేవమంత్రీ వితరతు సతతం భార్గవశ్శౌర్యమార్కిః ధైర్యం రాహుశ్చ కీర్తిం సకల శుభయుతాం కేతురిష్టార్థ సిద్ధిమ్ ॥

పంచాంగస్య శ్రవణాత్ సుపుణ్య జనకం, సంవత్సరః సాధ్యతామ్ ।
రాజ్ఞాం రాజనుతౌ జయో విజయతే మంత్రేఫలం బుద్ధిదం ।
ధాన్యం ధాన్యపతే, సురపతే క్షేత్రేశ వృద్ధిస్తథా ।
సస్యం సర్వ సుఖంచ వత్సర ఫలం సంశృణ్వతాం సిద్ధిదమ్ ॥

శ్రీ శోభన సంవత్సర నిర్ణయ పీఠిక

శ్లో॥ అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నాన మాచరేత్ !
వస్త్రై రాభరణైర్దేహమలంకృత్య తతశ్శుచిః !!
విఘ్నేశం భారతీన్ ఖేటాన్ దైవజ్ఞ మభిపూజ్యచ !
సంవత్సర ఫలం సమ్యక్ఛృత్వా విప్రాన్ సమర్చయేత్ !!
యద్వర్షాదౌ నింబకుసుమం శర్కరామ్లఘృతైర్యుతం !
భక్షితం పూర్వయామేన తద్వర్షం సౌఖ్యదాయకమ్ !!

అథ సృష్ట్యాది విచారః

స్వస్తిశ్రీ సూర్య సిద్ధాన్తానుసారేణ సకల శ్రౌత స్మార్త నిత్య కామ్య కర్మ అనుష్ఠాన సకల వ్యవహార సమస్త జగదుత్పత్తి స్థితి లయకారణ హేతు భూతస్య। శ్రీ మహావిష్ణోర్దివ్య నాభి కమల సముద్భూతస్య చతుర్ముఖ బ్రహ్మణః పరమాయుః వర్షశతం తత్రార్థం గతం, ద్వితీయ పరార్థే, శ్రీమత్ శ్వేత వరాహ కల్పే, ప్రథమ మాసే, ప్రథమ పక్షే, ప్రథమ దివసే, ద్వితీయ యామే, సూర్యోదయాది తృతీయ ముహూర్తే, త్రయోదశ ఘటికాయాం ద్విచాత్వారింశత్ విఘటికో పరియాతాః।

కార్తికశుక్లనవమ్యాం సౌమ్యే ప్రథమప్రహారే శ్రవణనక్షత్రే వృద్ధియోగే కృతయుగోత్పత్తిః। తత్ర పాపం ౧, పుణ్యం ౨౦। వైశాఖశుక్లతృతీయాయాం చంద్రే ద్వితీయప్రహారే రోహిణీనక్షత్రే శోభనయోగే త్రేతాయుగోత్పత్తిః। తత్ర పాపం ౪, పుణ్యం ౧౪। మాఘకృష్ణామావాస్యాయాం శుక్రే తృతీయప్రహారే ధనిష్ఠానక్షత్రే వరీయాన్‌యోగే ద్వాపరోత్పత్తిః। తత్ర పాపం ౧౦, పుణ్యం ౧౦। భాద్రపదకృష్ణత్రయోదశ్యాం రవౌ నిశీథే కృత్తికానక్షత్రే వ్యతీపాతయోగే కలియుగోత్పత్తిః। తత్ర పాపం ౧౪, పుణ్యం ౪।

అబ్ద నిరూపణమ్

సృష్ట్యాధిగతసౌరాబ్దాః	**1955885124**
వర్తమాన కలియుగ గతాబ్దాః	**5124**
శాలీవాహన శకగతాబ్దాః	**1945**
శ్రీమత్ శంకరాచార్య అవతారగతాబ్దాః	**2532**
శ్రీకంచి కామకోటి పీఠ సంస్థాపన గతాబ్దాః	**2505** (482 bc లో స్థాపన)
ప్రభవాది గతాబ్దాః	**37**

అథాస్మిన్ దేశలోక వ్యవహారార్థం చాంద్రమానాబ్దో గ్రాహ్యః, చాంద్రమానేన చైత్ర శుక్ల ౧ దివి 22-03-2023 సౌమ్యవార ప్రభృతి శ్రీ "**శోభన**" నామ సంవత్సరః ॥ శ్రీశైలస్య దక్షిణదేశే సౌరమానాబ్దో గ్రాహ్యః। సౌరమానేన చైత్ర కృష్ణ ౯ దివి 14-04-2023 భృగు వార ప్రభృతి పునః రవి మేష సంక్రమణ పర్యన్తం శ్రీ "**శోభన**" నామ సంవత్సరః. వింధ్యస్య ఉత్తరదేశే బార్హస్పత్య మానాబ్దోగ్రాహ్యః, బార్హస్పత్యమానేన శ్రీ"**పింగళ**"నామ సంవత్సరః. సర్వత్ర ఫలదర్శనార్థం గురూదయాబ్దో గ్రాహ్యః, సర్వత్ర గురూదయవశాత్ "**ఆశ్వయుజాబ్దః**"॥

తత్ర విశ్వేదేవతాధిపత్య అష్టమ యుగం వర్తమానం, అస్మిన్ మహాయుగే సంవత్సర పరివత్సర, ఇదావత్సర, అనువత్సర, ఇద్వత్సరాణాం మధ్యే **సూర్య** దేవతాకం **"పరివత్సర"** నామక సమస్త కళ్యాణ భాజనస్య శ్రీ "**శోభన**" నామ సంవత్సరః.

శ్రీ శోభన సంవత్సర ఫలితాంశ నిరూపణమ్

<table>
<tr><td>చంగు ర బు</td><td>శు రా</td><td></td><td>కు</td></tr>
<tr><td>శ</td><td colspan="2" rowspan="2">వర్షలగ్నం
21-Mar-23
రా.10-53</td><td></td></tr>
<tr><td></td><td></td></tr>
<tr><td></td><td>లగ్నం</td><td>కే</td><td></td></tr>
</table>

వర్షలగ్నం వృశ్చికం - కుజుడు.

జగల్లగ్నం సింహం - సూర్యుడు.

<table>
<tr><td>గు</td><td>ర రాబు</td><td>శు</td><td>కు</td></tr>
<tr><td>శ</td><td colspan="2" rowspan="2">జగల్లగ్నం
14-Apr-23
మ.2-59</td><td></td></tr>
<tr><td>చం</td><td>లగ్నం</td></tr>
<tr><td></td><td></td><td>కే</td><td></td></tr>
</table>

<table>
<tr><td>శ</td><td></td><td>బు గు రా</td><td>ర</td></tr>
<tr><td></td><td colspan="2" rowspan="2">సాయన ఆర్ద్రా
28-May-23
ఉ.11-06</td><td>శు</td></tr>
<tr><td></td><td>కు లగ్నం</td></tr>
<tr><td></td><td>కే</td><td></td><td>చం</td></tr>
</table>

సాయన ఆర్ద్రా సింహలగ్నం.

నిరయన ఆర్ద్రా వృశ్చికలగ్నం.

<table>
<tr><td></td><td>గు రా</td><td>బు</td><td>ర</td></tr>
<tr><td>శ</td><td colspan="2" rowspan="2">నిరయన ఆర్ద్రా
22-Jun-23
సా.5-49</td><td>చం శు కు</td></tr>
<tr><td></td><td></td></tr>
<tr><td></td><td>లగ్నం</td><td>కే</td><td></td></tr>
</table>

श्री कल्याणगुणावहं रिपुहरं दुस्स्वप्नदोषापहं ।
गङ्गास्नानविशेषपुण्यफलदं गोदानतुल्यं नृणाम् ।
आयुर्वृद्धिदमुत्तमं शुभयुतं सन्तानसम्पत्प्रदं ।
नानाकर्मसुसाधनं समुचितं पञ्चाङ्गमाकर्ण्यताम् ॥

సహెూజసం శోభకృతం నృణామిష్టదమాశ్రయే ।
శిఖికా వాహనారూఢం వామరద్వ్యభుపాణికం ॥
“ అగ్నిశ్చ జాతవేదాశ్చ సహెూజా అజిరప్రభుః ”
ఆంధ్రదేశేషు సర్వేషు ఫలమార్ద్రాదిజం భవేత్ ।

ఈ ఉగాది రోజు తిథ్యాది పంచాగముల గూర్చి తెలుసుకొందాము.

శ్రీ శోభన నామ సంవత్సరం. ఉత్తరాయణం,
వసంత ఋతువు, చైత్ర మాసం
సౌమ్యవాసరము
శుక్ల-ప్రథమా రా.08-21,
ఉత్తరప్రోష్ఠపదా మ.3-31,
శుక్లః ఉ.9-14, బ్రహ్మ రా.తె.6-13,
కింస్తుఘ్నః ఉ.9-33,
వ.రా.2-49ల 4-19 వ,
దుర్ము. ఉ.11:50 ల 12:38 వ,
అ.ఉ. 11-05 ల 12-34 వ,
(30-02), శ్రా.తి. 1,

దర్శేష్టిః, వసన్తనవరాత్రారమ్భః, శోభనః సంవత్సరః, యుగాదిః, శ్వేతవరాహకల్పాదిః, పఞ్చాఙ్గ పఠనమ్, అనధ్యయనమ్.

శోభతే ఇతి శోభనా ॥ (శోభన లేదా శోభకృత్ అని అనవచ్చును సంకల్పాదులలో శోభన అని చెప్పుట శ్రేష్ఠం)

శుభములను, క్షేమములను, మంచిని కలిగించునది శోభన సంవత్సరము.

శ్రీ **"శోభన"** నామ సంవత్సరమునకు అధిదేవత లోకమునందు అందరి ఈతిబాధలను తొలగించి శుభములచేకూరువిధముగా ఇంద్ర, వరుణ, కుబేరాది దేవతా పరివేష్ఠితమైన శిబికమను పల్లకీలో సంతోషముగా లోకోపకరమైన చర్చలు జరిపి శుభములను, క్షేమములను అందించు సహోజసుడు అను నామధేయము కలిగిన అగ్ని భగవానుడు. ఈ **"శోభన"** నామ సంవత్సరం శ్రావణం అధికమాసముతో కలిపి 13 మాసములతో 384 రోజులతో విరాజిల్లుతున్నది.

ఈ సంవత్సరమున నృపాధిపత్యం, రసాధిపత్యం **బుధునకు**, మంత్రిత్వం **శుక్రునకు**, సేన, అర్ఘ, మేఘ, దైవజ్ఞత్వములు **గురునకు**, సస్యాధిపత్యము **చంద్రునకు**, నీరసాధిపత్యము **సూర్యునకు**, ధాన్యాధిపత్యం **శనికి**, పశుపాలకాధిపత్యం **బలరామకృష్ణులకి** కల్గినవి. నక్షత్రచక్రమునకు **తటాక స్థానము** కలిగినది. (కుజునికి ఎటువంటి ఆధిపత్యము రాలేదు.).

తేదీ. 04-05-23 వైశాఖ శు.౧౪ గురు. రా.తె. 3-30 నుండి 29-05-23 జ్యేష్ఠ శు.౯ సోమ. ఉ. 8-18 వరకూ **వాస్తుకర్తరి.**

చైత్ర శు.౭ మంగళ. 28-3-23 ఉ. 9-00 నుండి వైశాఖ శు.౬ బుధ. 26-4-23 రా. 1-49 వరకూ **గురుమౌఢ్యమి.**

అధిక శ్రావణ కృ.౮ మంగళ. 8-8-23 మ. 1-52నుండి నిజ శ్రావణ శు.౨ శుక్ర. 18-8-23 రా. 7-21వరకూ **శుక్రమౌఢ్యమి.**

ఈ సంవత్సరం వైశాఖ శు.౨ శని. 22-04-23 నుండి శ్రీసార్ధత్రికోటి తీర్ధరాజ సహిత **గంగా నదికి** పుష్కర ప్రారంభము జరుగును.

తేదీ. 28-10-23 ఆశ్వయుజ పౌర్ణిమ రోజున అర్ధరాత్రి అశ్వినీ నక్షత్రములో **పాక్షిక చంద్రగ్రహణము** కలదు.

ఈ సంవత్సరమునందు పూర్వసస్యములలో ఫలపుష్పాదులు బాగుగా పండును, నల్లనిభూములు బాగుగా ఫలించుట, అపరధాన్యములు, నల్లనిధాన్యములు, ఆవాలు, నువ్వులు, సూక్ష్మ ధాన్యములు, మినుములు, వేరుశనగ, కందులు, మినుములు, పెసలు, ఉలవలు, ధాన్యం, అవిసెలు బాగుగా ఫలించుట, రసవస్తువులు, పాదరసం, చెరుకు, మద్యం, రసాయనిక పదార్థములకు, యంత్రపరికరములకు ధరలు పెరుగును.

ఈ సం॥ 3 తూముల వర్షము, 4 తూముల గాలి 12 వీసముల పంటతో దేశము క్షేమారోగ్యములతో సుభిక్షముగా ఉండును.

ప్రపంచ దేశముల గోచార ఫలితములు

- ఆఫ్రికన్, తూర్పు ఆగ్నేయాసియా దేశాలలో అనుకోని సమస్యలు.
- ప్రపంచ వ్యాప్తంగా బ్యాంకుల, విదేశీ మారక సంస్థలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతాయి.
- అంతర్జాతీయ సంబంధాలలో వివాదాలు, అనుకోని ఇబ్బందులు.
- చైనాకు అనేక దేశాలలో గొడవల కారణంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతాయి.
- రష్యా ఆర్థిక వాణిజ్య లావాదేవీలలో వివాదాలు, ఆర్థిక ఆంక్షలు పాక్షికంగా అమలు అగును.
- పాకిస్థాన్ ప్రభుత్వానికి, ప్రజలకు ఉగ్రవాదులనుండి సమస్యలు, భూకంపములు, ప్రకృతి ఉత్పాతములు.
- అనేక దేశాలలో ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం ఏర్పడుతుంది.

భారతదేశ గోచార ఫలితములు

- కొన్ని ప్రభుత్వ నిర్ణయాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.
- ప్రజలలో యోగా, ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరుగుతుంది.
- వాయు సంబంధమైన ప్రమాదాలు పెరుగుతాయి.
- ఉగ్రవాద చర్యలు పెరుగుతాయి.
- సినిమా రంగంలో స్త్రీలపై అత్యాచారాలు, నేరాలు పెరుగుతాయి.
- భారతదేశము ఖ్యాతి మరింతగా ప్రపంచవ్యాప్తముగా పెరుగుతుంది.
- కేంద్రములో రూలింగ్ పార్టీ తన బలాన్ని నిలబెట్టుకుంటుంది.
- వైరల్ జ్వరాలు, కోవిడ్ వంటి రోగములు ప్రబలినా అదే వేగముతో తగ్గుముఖం పడతాయి.
- సరిహద్దులలో గొడవలు, ఉగ్రవాద వ్యవహారాలతో యుద్ధ వాతావరణం ఏర్పడును.
- మానసిక ఆందోళనలు పెరగడం, వైద్యానికయ్యే ఖర్చులు పెరగడం జరుగును.
- ప్రఖ్యాతిగాంచిన కంపెనీలు తమ కార్యకలాపాలను భారత్ నుండి విరివిగా ప్రారంభిస్తాయి.
- విదేశీ సంస్థలకు అధినేతలుగా మరింతమంది భారతీయులు పదవులు తెచ్చుకుంటారు.
- పూర్వ విధానములకు గుర్తింపు లభించును.
- ఆన్‌లైన్ కార్యకలాపాలవల్ల ప్రజలు డబ్బును పోగొట్టుకుంటారు.
- కమ్యునికేషన్ రంగం మరింత విస్తృతమవుతుంద.
- బాలీవుడ్ సినిమాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతాయి.
- టూరిజం పరిశ్రమ మరింతగా విస్తరిస్తుంది.
- కొత్తవిశ్వవిద్యాలయములు, పాఠశాలలు ఏర్పాటవుతాయి.
- ఖగోళ పరిశోధనలు ఫలించును.
- ఆర్థిక పరమైన మోసములు బయటపడును.
- అనుకూలమైన వర్షములు కురియును.
- కళాకారులకు, గణితజ్ఞులకు గుర్తింపులు వచ్చును.
- స్త్రీలకు మంచి గుర్తింపులు వచ్చును.
- ఆధ్యాత్మిక దైవ కార్యక్రమములు విరివిగా జరుగును.

विजयसुब्रह्मण्य सिद्धान्ती

అబ్ద ఫల నిరూపణమ్

శ్రీ శోభన నామ సంవత్సర ఫలమ్

శ్లో॥ శోభనే వత్సరే సర్వసస్యానామతివృద్ధయః !
నృపాణాం స్నేహమన్యోన్యం ప్రజానాం చ పరస్పరం !!

శ్రీ శోభన సంవత్సరంలో మంచి వర్షములు, ఆరోగ్యము, సంపద, పాడిపంటలు బాగుగా వృద్ధిచెందును, లోకములో యాగములు ఉత్సవములు బాగుగా జరుగుట, రాజులు నూతన స్నేహములు పెంచుకొనుట, ప్రజలతో మైత్రి వృద్ధికై మంచి ప్రయత్నములు చేయుట జరుగును.

వత్సరారంభ సౌమ్య వార ఫలమ్

శ్లో॥ బుధస్య రాజ్యే సజలం మహీతలం గృహే గృహే తూర్య వివాహమంగళం !
ప్రకుర్వతే దానదయాం జనోపి స్వస్థం సుభిక్షం ధనధాన్య సంకులమ్ !!

బుధవారము వత్సరము ఆరంభమగుట వలన లోకములో మంగళకార్యములు బాగుగా జరుగుట, దానధర్మములు చేయుట యందు ప్రజలు ఇష్టత కలిగి ఉండుట, సువృష్టి తో జలాశయములు కళకలలాడుట, ధన ధాన్య సంపదలు వృద్ధిచెందుట జరుగును.

గురూదయ వశాత్ ఆశ్వయుజాబ్ద ఫలమ్

శ్లో॥ అబ్దేప్యాశ్వయుజేవృత్తే సుఖినస్సర్వజంతవః !
మధ్యమం పూర్వ సస్యంచ సంపూర్ణం అపరం ఫలమ్ !!

ఆశ్వయుజాబ్దమున క్షేమారోగ్యములతో అందరూ సుఖించెదరు, పూర్వసస్యములు సామాన్యముగా ఫలించుట, అపరసస్యములు బాగుగా ఫలించి లాభములు చేకూరుట జరుగును.

బార్హస్పత్యమానేన శ్రీ పింగళ నామ సంవత్సర ఫలమ్

శ్లో॥ పింగళాబ్దేత్వీతిభీతిః మధ్యసస్యార్ఘ వృష్టయః !
రాజానో విక్రమాక్రాన్తా భుజన్తే శత్రుమేదినీ !!

పింగళ నామ సంవత్సరములో సస్యములు మధ్యమముగా ఫలించుట, ఆహారధాన్యముల ధరలలో మార్పులు వచ్చుట, రాజులు శత్రువులను ఎదురుకొనుటకు ఉపాయములు, స్నేహములు, ధైర్యసాహసములను ప్రకటించెదరు.

పంచవర్షాత్మకమగు వైదిక ప్రతిపాదిత యుగచక్రము లో విశ్వేదేవతాధిపత్యమైన 8వ యుగము (చక్రము) నందు సూర్యుడు అధిపతి అయిన **పరివత్సర** నామక **శోభన వత్సర** ప్రీతికై సూర్య నారాయణమూర్తిని ఆరాధించుట, దేవాలయాదులలో యజ్ఞయాగాదులు, అరుణపారాయణలు, సూర్యనమస్కారములు, రామాయణ, భాగవత పారాయణలు చేయుట, బ్రాహ్మణులను పూజించుట, దక్షిణసహితంగా పురాణములను దానము చేయుట, ధాన్యము, బంగారం, రత్నములు, కెంపులు, గోవులు దానముచేయుట, దేవాలయములను నిర్మించుట, పోషించుట, అన్నదానములు, వస్త్రదానములు చేయుట, వైద్య పరమైన సహాయములు చేయుట, వృక్షములను పెంచుట, **వేదపాఠశాలలను, ఖగోళ పాఠశాలలను నిర్మించుట, వైదిక, ఖగోళ, జ్యౌతిష బోధనలు చేయుట, జ్యౌతిష వైద్య విద్యను అభివృద్ధిచేయుట, గురువులను, దైవజ్ఞులను, ఖగోళ పండితులను సత్కరించుటచే** శుభములు చేకూరును.

ఆకాశస్థ గ్రహ మంత్రి పరిషత్ నిర్ణయః

రాజ్ఞః	రాష్ట్రాధిపః	శుభాధిపః	బుధః
మంత్రిః	దేశోద్యోగాధిపః	అశ్వాధిపః	శుక్రః
	పురోహితః	గజాధిపః	సోమః
అర్ఘాధిపః	పశూనామధిపః		గురుః
సస్యాధిపః	దేవాదయాధిపః		సోమః
సేనాధిపః	పురుషాధిపః		గురుః
	పరీక్షకః	గ్రామనాయకః	రవిః
రసాధిపః	వస్త్రాధిపః		బుధః
	గ్రామపాలకః	రత్నాధిపః	శుక్రః
ధాన్యాధిపః	వృక్షాధిపః		శనిః
నీరసాధిపః	జంగమాధిపః		రవిః
	గణకః	సర్పాధిపః	కుజః
	దైవజ్ఞః	మృగాధిపః	గురుః
మేఘాధిపః	స్త్రీణామధిపః		గురుః
		వర్షాధిపః	శనిః
		తటాకాధిపః	సోమః

నాయక, ఉపనాయకులు 32 మందిలో 23 మంది శుభులు, ౯ మంది అశుభులు. శుభాధిపత్యం అధికంగా ఉన్నది.
క్రూరగ్రహం క్రూర ఫలమ్ । శుభగ్రహం శుభఫలమ్ ॥
(అర్ధరాత్రమతిక్రాన్తా భవంత్యుత్తరవారపాః)

సంవత్సరాది ఫల శ్రవణ మాహాత్మ్యమ్

శ్లో॥ రాజ్యం స్యాదచలం నృపశ్రవణతో మంత్రీ శ్రవాత్ కౌశలమ్ ।
ధాన్యేశాద్ విమలా స్థిరా చ సురసా వాణీ భవేన్మేఘపాత్ ।
ధర్మే బుద్ధిరధిష్ఠితా రసపతేదీర్ఘాయుషత్వం భవేత్ ।
సస్యేశాద్ విమలా మతిః శుభకరీ రాజా బలిః శ్రూయతామ్ ॥

దేశ ఫల నిర్ణయమ్

శ్లో॥ కాంభోజ కాశ్మీర కళింగ దేశే రాజ్ఞ ఫలం ।
బాహ్లీక మాళవేషు మంత్ర్యుద్భవం ।
పౌండ్ర విధర్భదేశే సస్యాధినాథస్య ఫలంతు శిష్టం ।
చీనాంగ వంగదేశేషు రసాధిఫలం జగుః ।
గౌడమాగధ దేశేషు నీరసాధిపతేః ఫలం ।
ఆంధ్రదేశేషు సర్వేషు ఫలమార్ద్రాదిజం భవేత్ ।
మేషరాశిఫలం మత్స్యే గౌడే శేషంతు సర్వతః ।
పురోహితోద్భవం వంగేష్వంగేషు చ పరిక్షకమ్ ।
కైరాతదేశే గణకాత్ కృకరే గ్రామపాలకమ్ ।
దైవజ్ఞాద్భర్బరేదేశే కాశ్మీరే మేషసంక్రమాత్ ॥
సంవత్సరఫలంశృత్వా యస్సాంవత్సరికోత్తమమ్ ।
సంతోషయతి తేనైవ తోషితాస్సకలా గ్రహాః ॥

రాజ్ఞః బుధస్య ఫలమ్ – డోలా వాహన ఫలమ్

శ్లో॥ బుధేఽబ్దనాథేత్వ పరంచ సస్యం శ్రేష్ఠం చ వృద్ధిః లిపి లేఖకానాం !
ప్రభూతవాయుర్భువి మధ్యవృష్టిః గదాహతః ప్రోద్ధత రాజకోపః !!

బుధుడు రాజు అగుటచే అపర సస్యములు బాగుగా ఫలించి లాభములు చేకూరును, పూర్వ సస్యములు సామాన్యముగా ఫలించుట, పురాతన శాస్త్ర పరిశీలకులకు, శాసన అనేషకులకు, సాహిత్య, కళారంగము వారికి, కవులకు, పండితులకు, గణితజ్ఞులకు, జ్యోతిష పండితులకు గుర్తింపులు వచ్చుట, రాజకీయ ఒడిదుడుకులు ఏర్పడుట ఇబ్బందులు ఏర్పడుట, నర్తనశాలలకు, చిత్రపరిశ్రమలకు అభివృద్ధి కలుగుట, వడ్డీవ్యాపారములు, పన్నుశాతములు పెరుగుట జరుగును.

మంత్రిణః శుక్రస్య ఫలమ్

శ్లో॥ భృగుసుతే నను మంత్రిపదం గతే శలభమూషక సూకర మాహిషైః !
భవతి ధాన్య సమర్ఘతయా భయం జనపదేషు జలం సరితోఽధికమ్ !!

శుక్రుడు మంత్రి అగుటచే పంటలకు మూషికాది కీటక బాధలు అధికమగుట, ధాన్యములకు ధరలు సరసమగుట,వర్షముల వలన లోకమున జలముతో నదులు, చెరువులు నిండుట, పర్వత ప్రాంత, నదీతీర వాసులకు ఇబ్బందులు వచ్చుట జరుగును.

సేనాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సురగురౌ గఢపేనయశోభితా నరవరా నరపాః కరపాలితాః !
గిరిషు వై నగరేషు సమం సుఖం సుఖమతి ద్విజశస్త్రవతాం విశాం !!

గురుడు సేనాధిపతి అగుటచే న్యాయవ్యవస్థ పై ప్రజలకు విశ్వాసము ఏర్పడుట, వాయుపూరితమైన వర్షములు కురియుట, సమ్మెలు జరుగుట, రాజకీయ స్నేహములు ప్రబలుట, లోకమున జనులు ధనధాన్య పాడిపంటలచే వృద్ధిచెందుట జరుగును.

సస్యాధిపతేః చంద్రస్య ఫలమ్

శ్లో॥ జలధాన్యాని సర్వాణి స్థలధాన్యాని యానిచ !
వృక్షజాతి స్సుఫలితా చంద్రే సస్యాధిపేసతి !!

పూర్వసస్యాధిపతి చంద్రుడు అగుటచే జలధాన్యములు, స్థలధాన్యములు, మాగాణి, మెట్ట పంటలు బాగుగా ఫలించుట, వృక్షములు, ఫలములు బాగుగా ఫలించుట, గోధుమలు, ధాన్యము, జొన్నలు, చెరుకు, లవణం, తమలపాకులు, నారింజ, మామిడి, సపోట, పనస ఫలములు బాగుగా ఫలించుట జరుగును.

ధాన్యాధిపతేః శనేః ఫలమ్

శ్లో॥ కృష్ణధాన్యాని సర్వాణి సూక్ష్మధాన్యాని యానిచ !
కృష్ణభూమి స్సుఫలితా ధాన్యాధీశే శనైశ్చరే !!

ధాన్యాధిపతి శని అగుటచే నల్లనిభూములు బాగుగా ఫలించుట, అపర ధాన్యములు బాగుగా ఫలించుట, నల్లనిధాన్యములు, సూక్ష్మ ధాన్యములు, ఆవాలు, నువ్వులు, మినుములు, అవిసెలు, ఔషధ పదార్థములు, పశుసంపద బాగుగా ఫలించుట, రసాయనిక పదార్థములకు, యంత్రపరికరములకు ధరలు పెరుగుట జరుగును.

అర్ఘాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సువృష్టిభిర్ధాన్యధనైర్విరాజితా భూమిర్మహాయజ్ఞపరైర్మహీసురైః !
నిత్యోత్సవైర్మంగళతూర్యనిస్వనైః అర్ఘాధిపే దేవగురౌచ శశ్వత్ !!

గురుడు అర్ఘాధిపతి అగుటచే సువృష్టి చే పాడిపంటలు ధనధాన్యములు వృద్ధిచెందుట, లోకమున యజ్ఞయాగాది క్రతువులు, ఉత్సవములు విరివిగా జరుగుట, శుభకార్యక్రమములు బాగుగా జరుగును.

మేఘాధిపతేః గురోః ఫలమ్

శ్లో॥ సస్యార్ఘవృద్ధిభిస్తుష్టా భవేద్ధాత్రీ నిరంతరం !
వీతరోగ భయాస్సర్వే మేఘాధీశే బృహస్పతౌ !!

మేఘాధిపతి గురుడు అగుటచే ధరలలో మార్పులు ఏర్పడుట, మంచి వర్షములు కురియుట, పాడిపంటలు ధనధాన్యములు వృద్ధిచెందుట ప్రజలలో రోగభయములు తొలగి సుఖమును పొందుట, మైత్రీ భావనలు పెరుగుట, ఆకాశములో పరివేషాది వింతలు జరుగును.

రసాధిపతేః బుధస్య ఫలమ్

శ్లో॥ శశితనయే రసనాథే పిప్పలీ శుంఠీ చ హింగూ ల శూనాని !
ఘృత తైలాద్యపి నిఖిలం దుర్లభమిక్షూద్భవం సకలం !!

రసాధిపతి బుధుడు అగుటచే సొంఠి, అల్లం, వెల్లులి, ఉల్లి, నెయ్యి, కొబ్బరి, వేరుశనగ, ఆముదము, అవిసెనూనె, చెరుకు, తేనె, బెల్లం, పంచదార మొదలగు వస్తువులకు ధరలు పెరుగుట, మత్స్య పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు బాగుగా ఫలించుట జరుగును.

నీరసాధిపతేః సూర్యస్య ఫలమ్

శ్లో॥ మణిరత్న గంధ నివహాస్తామ్ర స్వర్ణాది ధాతవోఽ_ నర్ఘాః !
దివసకరే నీరసపే రాష్ట్ర క్షోభశ్చ జనవినాశస్స్యాత్ !!

నీరసాధిపతి సూర్యుడు అగుటచే బంగారం, రత్నములు, మణులు, చందనము, రాగి, కర్పూరం ధరలు పెరుగుట, యంత్రములకు గుర్తింపు వచ్చుట, మతవాదములు ప్రబలుట జరుగును.

దైవజ్ఞః గురోః ఫలమ్

శ్లో॥ మంత్రయుక్తా స్సదావిప్రాః నీతియుక్తా నరాధిపాః !
దైవజ్ఞాబుద్ధికుశలా దైవజ్ఞే దేవమంత్రిణి !!

దైవజ్ఞుడు గురుడు అగుటచే దైవజ్ఞులు బుద్ధికుశలతతో బాగుగా శాస్త్రచర్చలు చేయుట, రాజుల సహకారముచే లోకోపకారమైన ఖగోళ పరిశీలనలు దైవజ్ఞులు చేయుట, ఖగోళపరిశోధనలు ఫలించుట, దైవజ్ఞులకు మంచి సత్కారములు లభించుట జరుగును.

పశుపాలకస్య బలరామకృష్ణస్య ఫలమ్

శ్లో॥ సువృష్టిః సర్వదేశేషు సర్వసస్య సమృద్ధయః !
మధ్యదేశే సుభిక్షంస్యాద్రామేతు పశునాయకే !!
గోష్ఠాద్బహిః ప్రాపణంతు శ్రీకృష్ణేన కృతం తదా !!

పశుపాలకుడు బలరాముడు, గోష్ఠప్రాపక,బహిష్కర్త శ్రీకృష్ణుడు అగుటచే దేశమంతయూ సుభిక్షము, అనుకూలమైన వర్షములు కురియుట, పాడిపంటలు బాగుగా పండుట, స్వదేశ, విదేశ పశుసంపద బాగుగా వృద్ధిచెందుట జరుగును.

ఆఢకాది నిర్ణయః

విస్తారం సప్తతిశ్చైవ శతయోజనమున్నతం ఆఢకస్య ప్రమాణంతు దేవమానేన గణ్యతే అష్టభాగస్సముద్రేషు పర్వతేషు తథానవ త్రయోభాగా భువిప్రోక్తా స్త్వేవం వర్షతి చత్రిథా

సముద్రమందు 8భాగలు, పర్వత ప్రాంతములందు 9 భాగలు, **భూమియందు 3 భాగములు వర్షము కురియును. 4తూములు గాలి, 3తూముల వర్షము** అగుటచే వాయుపూరిత వర్షములు ఉండును.

మేఘాది నిర్ణయః

నవమేఘపక్షంలో **వరుణమేఘం** అగుటచే మంచి వర్షములు.

చతుర్మేఘపక్షంలో **ఆవర్తమేఘం** అగుటచే తూర్పున గాలితో కూడిన వర్షములు.

వివహ అను వాయువు అగుటచే ఖండవృష్టి

అచలా అను విద్యుత్ అగుటచే సానుకూల వర్షములు.

నీచ అను గర్జితం అగుటచే ఆకాశమున ఉరుములు అధికం

క్షార సముద్రం అగుటచే పరివేషములు ఏర్పడుట, వాయుపూరిత వర్షములు.

భూవాహకుడు పద్మకుడు సాహిత్యము, కళలకు మంచిగుర్తింపులు వచ్చుట, పాడిపంటలు వృద్ధిచెందుట జరుగును.

రోహిణీ వాసం తటాకస్థానం పొందుటచే సస్యవృద్ధి, పాడిపంటలు, ధనధాన్య వృద్ధి కలుగును.

అధికశ్రావణ ఫలమ్

పాపబుద్ధిరతాలోకా రాజానః క్రూరశాసనః అధిక శ్రావణమాసము వచ్చుట వలన పాపకార్యములు పెరుగుట, ప్రజలకు భయాందోళనలు పెరుగుట, పాలకులకు ప్రతికూల ఫలితములు కలుగును.

మేష సంక్రమణ కాల ఫలమ్

స్వస్తిశ్రీ శోభన సం॥ చైత్ర మాస కృష్ణ.౯ శ్రవణ నక్షత్ర, సాధ్యయోగ, గర కరణ యుక్త సింహ లగ్నములో దివి. 14–ఏప్రిల్–23 శుక్రవారం (౨౨-౩౭) **మ.2–59 ని.లకు శ్రీ సూర్య భగవానుడు మేష రాశిలో ప్రవేశించుచున్నాడు. (మధ్యాహ్ణము నుండీ పుణ్యకాలం).**

కృష్ణ నవమీ	–	కలహం	శుక్రవారం	–	సస్యవృద్ధిః
శ్రవణ నక్షత్రం	–	కీర్తివృద్ధిః	సాధ్య యోగం	–	సస్యవృద్ధిః
గర కరణం	–	సుభిక్షం	సింహ లగ్నం	–	పశువృద్ధిః
అపరాహ్ణకాలం	–	రాజభీతి	నక్షత్ర మండలం	–	ధనధాన్యవృద్ధిః

ఆర్ద్రా ప్రవేశ కాలఫలమ్

స్వస్తిశ్రీ శోభన సం॥ ఆషాఢ శుక్ల.౪ తత్కాల శుక్ల.౫ ఆశ్రేషా నక్షత్ర, హర్షణ యోగ, బవ కరణ యుక్త వృశ్చిక లగ్నములో దివి. 22–జూన్–23 గురువారం (౩౦-౨౪) **సా.5–49.ని.లకు శ్రీ సూర్య భగవానుడు ఆర్ద్రా నక్షత్రములో ప్రవేశించుచున్నాడు.**

శుక్ల పంచమీ	–	సుభిక్షం	గురువారం	–	సస్యవృద్ధిః
ఆశ్రేషా	–	చోరభయమ్	హర్షణ యోగం	–	సౌఖ్యం
బవ కరణం	–	శుభం	వృశ్చిక లగ్నం	–	అధికారభయం
సాయం	–	అర్థవృద్ధిః	నక్షత్ర మండలం	–	వృష్టిః

గ్రహణ నిర్ణయమ్

ఈ సంవత్సరం గ్రహణములు......

1. దివి.20-04-2023 సంపూర్ణ సూర్యగ్రహణం.
   భారతదేశములో కనిపించదు.

2. దివి.14-10-23 కంకణాకార సూర్యగ్రహణం.
   భారతదేశములో కనిపించదు.

3. దివి.05-05-2023 ప్రతిచ్ఛాయ చంద్రగ్రహణం.

4. దివి.24-03-2024 ప్రతిచ్ఛాయ చంద్రగ్రహణం.

ప్రతిచ్ఛాయ గ్రహణం లేదా కాన్తిమాలిన్య గ్రహణమని పేరు, ఛాయా గ్రహణములకే నియమములు కానీ ఇట్టి ప్రచ్ఛాయ గ్రహణములకు నియమము పాటించవలసిన అవసరము లేదు..

భారతదేశములో కనిపించని గ్రహణములకు అలాగే ప్రతిచ్ఛాయా గ్రహణములకు గ్రహణ పుణ్యకాలములు ఉండవు.

కనుక ఎలాంటి గ్రహణ నియమములు, గ్రహణ స్నాన, దాన, తర్పణాదులు ఆచరణ అవసరం లేదు.

5. దివి.28-10-2023 పాక్షిక చంద్రగ్రహణం.

భారతదేశములో కనిపిస్తుంది. దక్షిణ ఉత్తర అమెరికా, ఆస్ట్రేలియా, యూరోప్, ఆఫ్రికా, పసిఫిక్ మహాసముద్రం, ఆసియా ఖండ ప్రాంతాలలో గ్రహణము కనిపిస్తుంది.

మకర సంక్రమణ కాల ఫలమ్



స్వస్తిశ్రీ శోభన సం॥ పౌష మాస శుక్ల.౩ తత్కాల శుక్ల.౪ శతభిషక్ నక్షత్ర, వరీయాన్ యోగ, విష్టి కరణ యుక్త వృశ్చిక లగ్నములో దివి.14-01-24 ఆదివారం (౫౦-౧) **రా.02-43.**లకు....

శ్రీ సూర్య భగవానుడు అశ్వ వాహనారూఢుడై మకర రాశిలో ప్రవేశించుచున్నాడు.

(అనేకమంది మహర్షులు భద్ర కరణమునకు అశ్వవాహనాన్నే ప్రతిపాదించారు)

15-01-2024 న ఉదయాది మధ్యాహ్న పర్యన్తం సంక్రమణ పుణ్యకాలం.

(రాత్రౌ త్రిభాగం కుర్వీత ద్వౌభాగౌ పూర్వవాసరే, శేషభాగం పరదినే వారనాథో లిఖేత్ క్రమాత్)

ఫలం :- మకరసంక్రమణ పురుషుడు ధ్వాంక్ష నామధేయుడగుటచే వ్యాపారస్థులకు అనుకూలం, చందనోదకముచే స్నానం చేయుట వలన సుభిక్షము, నిత్యావసర సరుకులకు ధరలు సరసమగును.

ఫలం :- కృష్ణవర్ణ వస్త్రధారణచే రాజపీడ, అధికారమునకై పోటీలు పెరుగుట, జవాదీలేపనం,గరకమాల ధారణ, స్వర్ణహార ధారణ,కాంస్య పాత్రలోచిత్రాన్న భక్షణం, బిల్వఫలధారణ, అశ్వవాహనారూఢుడై బల్లెమును ఆయుధం ధరించి జీర్ణఛత్ర ధారణతో ధనుర్ధారియై అర్కపుష్పశోభతో ఆలోచనాపరుడై ఈశాన్య దిశా ప్రయాణంచేయుచున్నారు.

అధికార పరమైన ఇబ్బందులు వాటిల్లుట, సుగంధ ద్రవ్యములకు, జలసంబంధమైన వస్తువులకు ధరలు పెరుగుట, అనుకూల వృష్టితో ప్రజలు సుఖించుట, ఈశాన్య దేశస్థులకు ఇబ్బందులు కలుగుట, వేరుశనగ, కందులు, మినుములు, గోధుమలు, పెసలు, ఉలవలు, ధాన్యం, అనుకూలించుట, రసవస్తువులు, పాదరసం, చెరుకు, మద్యం, రసాయనిక పదార్థములకు ధరలు పెరుగుట జరుగును.

కందాయ ఫలములు

అ	భ	కృ	రో	మృ	ఆ	పు	పు	ఆ	మ	పుబ్బ	ఉత్త	హ	చి
1	4	7	2	5	0	3	6	1	4	7	2	5	0
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	2
4	1	3	0	2	4	1	3	0	2	4	1	3	0

స్వా	వి	అ	జ్యే	ము	పూ.	ఉ.	శ్ర	ధ	శత	పూ.	ఉ.	రే
3	6	1	4	7	2	5	0	3	6	1	4	7
0	1	2	0	1	2	0	1	2	0	1	2	0
2	4	1	3	0	2	4	1	3	0	2	4	1

మొదటి సున్నా ఉన్నచో మహా వ్యాధి (భయం), మధ్య సున్నాఉన్నచో మనో వ్యధ (ఋణాధికం) చివరి సున్నా ఉన్నచో ధనహాని, మూడు సున్నాలు ఉన్నచో అనేకమగు ఇబ్బందులు కలుగును. సరిసంఖ్య వచ్చిన సమఫలితము, బేసిసంఖ్య వచ్చినచో ధనలాభము కలుగును.

ఆదాయ వ్యయములు

రాశి	ఆదాయం	వ్యయం	రాజపూజ్యం	అవమానం
మేషం	5	5	3	1
వృషభం	14	11	6	1
మిథునం	2	11	2	4
కర్కాటకం	11	8	5	4
సింహం	14	2	1	7
కన్య	2	11	4	7
తుల	14	11	7	3
వృశ్చికం	5	5	3	3
ధనస్సు	8	11	6	3
మకరం	11	5	2	6
కుంభం	11	5	5	6
మీనం	8	11	1	2

ఈ సంవత్సరము ప్రత్యేకముగా అనేక గ్రంథములను పరిశీలన చేసి పూర్వ మహర్షి వచనములను అనుసరించి నక్షత్రముల వారీగా ఆదాయ వ్యయములు రాజపూజ్య అవమానములను సంవత్సర ఫలితములను ఇవ్వడం జరిగినది. పాఠకులు పరిశీలన చేయగలరు.

ఆదాయ వ్యయములు కేవలము రాబడి ఖర్చు అనే కాక, ఆదాయ సంఖ్య ద్వారా రాబడి, రోగము, పుణ్యము, లాభము, జయము, సుఖము, అభివృద్ధిని తెలుసుకోవలయును. వ్యయ సంఖ్య ద్వారా ఆరోగ్యము, పాపము, నష్టము, అపజయము, కష్టము, హీనత్వము తెలుసుకోవలయును.

ఈ సంవత్సరము గ్రహసంచారము అనుసరించి సామూహికముగా రాశి ఫలితములు వ్రాయడం జరిగింది. ప్రతి ఒక్కరి జాతకం వారి జన్మ జాతకము ద్వారా లభ్యమగును. ఇతర వివరములకై సిద్ధాన్తి గారిని సంప్రదించగలరు. సెల్ నెం. 9963732303, 9550017546, 9866839560.

Aries

ఆదాయము - 5
వ్యయము - 5

మేష రాశి

రాజ్యపూజ్యం - 3
అవమానం - 1

అశ్విని 1,2,3,4, భరణి 1,2,3,4, కృత్తిక 1 పాదం. చు, చే, చో,చౌ,లా, లీ, లూ, లే, ల, ఆ. అనే అక్షరముల పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	ద్వాదశ	శుభకార్యాలకు ధనవ్యయం, విచారం
	మేష	ఆపై సంవత్సరమంతా	జన్మం	గౌరవం తగ్గుట, భయం, ధన నష్టం, ప్రభుత్వ చిక్కులు
శని	కుంభం	సంవత్సరమంతా	ఏకాదశ	చీకాకులున్నా అన్నీ విషయాలలో అనుకూల ఫలితాలు
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	జన్మ/సప్తమ	శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ
	మీనం/కన్య	సంవత్సరమంతా	ద్వాదశ/షష్ట	మనసుకు కష్టం, వ్యవసాయ నష్టం, అజీర్ణం,భూ ధన,గృహ లాభం

విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి

అశ్వినీ — ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 3, అవమానం - 1 — కందాయం. 1 - 1 - 4 — సం. ఫలమ్. యుద్ధభయం

ఫలితం - మనస్సు చంచలం,బంధు మిత్రులతో జాగ్రత్త,అకాలభోజనం,చెడ్డ వ్యక్తులకు దూరంగా ఉండాలి

నివారణ - రుద్రాభిషేకం,దక్షిణామూర్తి స్తోత్రం,గురుచరిత్ర,ఆలయం లో అలంకార సేవ

అపభరణీ — ఆదాయం - 11, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 6, అవమానం - 1 — కందాయం. 4 - 2 - 1 — సం. ఫలమ్. అలంకార ప్రాప్తి

ఫలితం - విదేశీయానం, ఆరోగ్యం జాగ్రత్త, అనుకోని ధన నష్టం, బంధు మిత్రుల సహకారం,శుభకార్యాలు.

నివారణ - లక్ష్మీ హృదయం, మీనాక్షీ పంచకం, విద్యార్థులకు సహకారం.

కృత్తికా1 — ఆదాయం - 14, వ్యయమ్ - 2, రాజపూజ్యం - 2, అవమానం - 4 — కందాయం. 7 - 0 - 3 — సం. ఫలమ్. రోగభయం

ఫలితం - వృత్తిలో ఇబ్బందులు, ప్రతి పనిలో వ్యతిరేకత, జాగ్రత్త అవసరం, కొత్తపనులు వొద్దు.

నివారణ - లలితా సహస్ర నామ స్తోత్రం,కార్తికేయ స్తోత్రం,ముత్తయిదువ లకు సౌభాగ్య అలంకరణలు అందించుట.

Taurus

ఆదాయము - 14
వ్యయము - 11

వృషభరాశి

రాజ్యపూజ్యం - 6
అవమానం - 1



కృత్తిక 2,3,4, రోహిణి 1,2,3,4, మృగశీర్ష 1,2 పాదాలు,ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వే, వో. అనే అక్షరములు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	ఏకాదశ	ధన లాభం,ధర్మకార్యాలు
	మేష	ఆపై సంవత్సరమంతా	ద్వాదశ	ధన హాని,ఉద్యోగంలో ఇబ్బందులు
శని	కుంభం	సంవత్సరమంతా	దశమ	పనులు తెమలవు,గౌరవం తగ్గుట
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	ద్వాదశ/షష్ట	మనసుకు కష్టం, వ్యవసాయ నష్టం, అజీర్ణం, భూ ధన,గృహ లాభం
	మీనం/కన్య	సంవత్సరమంతా	ఏకాదశ/పంచమ	సోదరుల వల్ల లాభం,వ్యాపారంలో అభివృద్ధి

విద్యార్థులకు సామాన్య ఫలితాలు . సంవత్సరం చివర్లో వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి

కృత్తికా 2,3,4 ఆదాయం - 14, వ్యయమ్ - 2, రాజపూజ్యం - 2, అవమానం - 4 కందాయం. 7 - 0 - 3 సం. ఫలమ్. రోగభయం

ఫలితం - కుటుంబ సౌఖ్యం,ఆకస్మిక ధన లాభం,స్త్రీల వల్ల మేలు,కీర్తి,ఆరోగ్యం,పరోపకారం,అప్పులు తీరతాయి.

నివారణ - గణపతి,ఆంజనేయ ఉపాసన,మూగ జీవులకు ఆహారం అందించటం.

రోహిణీ ఆదాయం - 11, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 5, అవమానం - 4 కందాయం. 2 - 1 - 0 సం. ఫలమ్. ఆయుర్వృద్ధి

ఫలితం - బంధు మిత్రులతో విరోధం వొద్దు, కుటుంబ సౌఖ్యం, అనారోగ్య బాధలు, కొత్త అప్పులు.

నివారణ - నరసింహ,హయగ్రీవ స్తోత్రములు, గోసేవ,దేవాలయం లో కర్పూరం సమర్పణ.

మృగశీర్షమ్ 1,2 ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 1, అవమానం - 7 కందాయం. 5 - 2 - 2 సం. ఫలమ్. ధన లాభం

ఫలితం - నూతన గృహ కార్యాలు,ధన లాభం,దైవ దర్శనం,బంధు మిత్రులతో విందు వినోదాలు,భక్తి పెరుగుతుంది.

నివారణ - స్వామి వారికి కల్యాణం,హరిహర స్తోత్ర పారాయణ,ఉపవాసం.

Gemini

ఆదాయము - 2
వ్యయము - 11

మిథున రాశి

రాజ్యపూజ్యం - 2
అవమానం - 4

మృగశీర్ష 3,4, ఆర్ద్రా 1,2,3,4, పునర్వసు 1,2,3 పాదాలు, కా, కృ,కీ, కూ, ఘ, ఙ్ఞ, ఙ్ఞా, ఛా,కే,కో,హా. అనే అక్షరమలు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం మేష	21 ఏప్రిల్ వరకు ఆపై సంవత్సరమంతా	దశమ ఏకాదశ	స్థాన చలనం, రోగ పీడ, ధన నష్టం, వృధా ప్రయాస, వృత్తి లో కష్టం ధార్మిక కార్యక్రమాలు,ధన లాభం, సుఖం, మంత్ర సిద్ధి
శని	కుంభం	సంవత్సరమంతా	నవమ	సంతాన విచారం,రోగ బాధ, స్వల్ప సుఖం,ధర్మం తప్పుట
రాహు/కేతు	మేష/ తుల మీనం/కన్య	30 అక్టోబర్ వరకు సంవత్సరమంతా	ఏకాదశ/పంచమ దశమ/చతుర్థ	ధనధాన్యాలు, సుఖం, భోగం, గృహ లాభం, అకాల భోజనం, శ్రమ స్త్రీవల్ల భయం, వాటారోగాలు, ప్రయాణాలలో ఆటంకాలు, అవమానం

విద్యార్థులకు గుర్తింపు . వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి

మృగశీర్షమ్ 3,4 ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 1, అవమానం - 7 కందాయం. 5 - 2 - 2 సం. ఫలమ్. ధన లాభం

ఫలితం - శుభకార్యాలు చేస్తారు, ధన లాభం, అన్నీ పనుల్లో మంచి ఫలితాలు.

నివారణ - రుద్ర నమక స్తోత్రం,వృద్ధులకు సేవ,ఆలయం లో నైవేద్య ద్రవ్య సమర్పణ.

ఆర్ద్రా ఆదాయం - 5, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 4, అవమానం - 7 కందాయం. 0 - 0 - 4 సం. ఫలమ్. మనస్తాపం

ఫలితం - ఆరోగ్యం,శుభవార్తలు వింటారు,పనుల్లో సహాయంలభిస్తుంది,ప్రభుత్వ పనులు పూర్తి.

నివారణ - శివాలయంలో దీప తైల సమర్పణ,మాస శివరాత్రి వ్రతం,విశ్వనాథాష్టకం.

పునర్వసుః 1,2,3 ఆదాయం - 14, వ్యయమ్ - 8, రాజపూజ్యం - 7, అవమానం - 3 కందాయం. 3 - 1 - 1 సం. ఫలమ్. రాజ సమ్మానం

ఫలితం - బంధుమిత్రులతో సరదాలు,ప్రయాణాల వల్ల లాభం,సమాజంలో గౌరవమర్యాదలు,సుఖం,శుభకార్యాలు.

నివారణ - దుర్గా సప్త శ్లోకీ పారాయణ ,గణపతి పంచరత్నం,తీపి పదార్థాలు దానం చేయుట.

Cancer

ఆదాయము - 11
వ్యయము - 8

కర్కాటక రాశి

రాజ్యపూజ్యం - 5
అవమానం - 4

పునర్వసు 4, పుష్యమి 1,2,3,4, ఆశ్రేష 1,2,3,4 పాదాలు, హీ,హూ,హే, హొ,డా,డి, డూ,డే, డో. అనే అక్షరమలు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	నవమ	భూలాభం, కార్యసిద్ధి, పుత్ర కళత్ర లాభం
	మేష	ఆపై సంవత్సరమంతా	దశమ	స్థానచలనం, రోగపీడ, ధననష్టం, వృధాప్రయాస, వృత్తి లో కష్టం
శని	కుంభం	సంవత్సరమంతా	అష్టమం	కుటుంబ కష్టం, శత్రు భయం, రోగ పీడ, ధన వ్యయం, బంధనం
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	దశమ/చతుర్థ	స్త్రీ వల్ల భయం, వాటా రోగాలు, ప్రయాణాలలో ఆటంకాలు, అవమానం
	మీనం/కన్య	సంవత్సరమంతా	నవమ/తృతీయ	తీర్థ యాత్రలు, దుఃఖము, తీవ్ర విచారం,ఆరోగ్యం, ద్రవ్యలాభం, కార్యసిద్ధి

విద్యార్థులకు మంచి కాలం . వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి

పునర్వసుః 4 ఆదాయం - 14, వ్యయమ్ - 8, రాజపూజ్యం - 7, అవమానం - 3 కందాయం. 3 - 1 - 1 సం. ఫలమ్. రాజ సమ్మానం

ఫలితం – విదేశీ ప్రయత్నాలు అనుకూలం,అనారోగ్య బాధలు,అనుకోని ధన నష్టం,బంధు మిత్రులతో జాగ్రత్త.

నివారణ – సుబ్రహ్మణ్య స్తోత్రం,పని వారికి సహకారం,నవ నాగ స్తోత్రం.

పుష్యః ఆదాయం - 8, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 3, అవమానం - 3 కందాయం. 6 - 2 - 3 సం. ఫలమ్. యుద్ధ భయం

ఫలితం – ఇతరులకు మేలు చేస్తారు,అప్పులు ఇచ్చి పుచ్చుకోవటం లో జాగ్రత్త,వృత్తి అనుకూలం,కొత్త పనులు మొదలు.

నివారణ – ఆదిత్య హృదయం,సూర్య నమస్కారములు చేయుట,ఎరూపు వస్త్రములు దానం.

ఆశ్రేషా ఆదాయం - 2, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 6, అవమానం - 3 కందాయం. 1 - 0 - 0 సం. ఫలమ్. అలంకార ప్రాప్తి

ఫలితం – వృధా ప్రయాణాలు, ఇబ్బందుల తరువాత విజయం,కుటుంబం లో అనారోగ్యం,కలహాలు,పాత పనులు పూర్తి.

నివారణ – సుందరకాండ పారాయణ,ఈశ్వరారాధన,గుమ్మడి పండు దానం.

20

Leo

ఆదాయము - 14
వ్యయము - 2

సింహ రాశి

రాజ్యపూజ్యం - 1
అవమానం - 7

మఘ 1,2,3,4, పుబ్బ 1,2,3,4, ఉత్తర 1 పాదం, మా, మీ, మూ, మే,మో, టా, టీ, టూ,టే. అనే అక్షరమలు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం మేష	21 ఏప్రిల్ వరకు ఆపై సంవత్సరమంతా	అష్టమ నవమ	కోపం ఎక్కువ, భీతి, ప్రభుత్వ, అగ్ని, చౌర బాధలు, క్రూరంగా మాట్లాడటం భూలాభం, కార్య సిద్ధి, పుత్ర కళత్ర లాభము
శని	కుంభం	సంవత్సరమంతా	సప్తమ	అనారోగ్యం, స్థాన చలనం, మనోవేదన, భయం, ధన నష్టం, వేడి చేయుట
రాహు/కేతు	మేష/ తుల మీనం/కన్య	30 అక్టోబర్ వరకు సంవత్సరమంతా	నవమ/తృతీయ అష్టమ/ద్వితీయ	తీర్థయాత్రలు, దుఃఖము, తీవ్ర విచారం, ఆరోగ్యం, ద్రవ్య లాభం, కార్యసిద్ధి శరీరకష్టం, అశాంతి, త్రిప్పట, విఘ్నాలు, కలహాలు, అవమానం, శత్రు భయం

విద్యార్థులకు సామాన్య ఫలితాలు . వివాహ ప్రయత్నాలు ఆలస్యం గా ఫలిస్తాయి

మఘా ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 2, అవమానం - 6 కందాయం. 4 - 1 - 2 సం. ఫలమ్. రోగ భయం

ఫలితం - ప్రయాణాలలో జాగ్రత్త ,కొత్త పనులు వొద్దు,అప్పులు ఆలస్యంగా లభిస్తుంది,పట్టుదలతో పనులు పూర్తి.

నివారణ - అన్నదానం,ఆలయం లో అలంకరణ సామాగ్రి సమర్పణ,లక్ష్మీ స్తుతి.

పూర్వఫల్గునీ ఆదాయం - 11, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 5, అవమానం - 6 కందాయం. 7 - 2 - 4 సం. ఫలమ్. ఆయుర్వృద్ధి

ఫలితం - అనుకోని విజయాలు,మొండి బాకీలు వసూలు,తీర్ధ యాత్రలు,కోర్టు లో విజయం,కుటుంబం లో శుభ కార్యాలు.

నివారణ - దుర్గా స్తోత్రం,మొక్కలు నాటుట,సువాసినీ పూజ.

ఉత్తర 1 ఆదాయం - 14, వ్యయమ్ - 2, రాజపూజ్యం - 1, అవమానం - 2 కందాయం. 2 - 0 - 1 సం. ఫలమ్. ధన లాభం

ఫలితం - శుభకార్యాలకు ధనవ్యయం, స్త్రీ ల వల్ల లాభం,పేరు ప్రతిష్టలు,ప్రయాణాలు వాయిదా వేయండి.

నివారణ - ఆలయ సేవ, సూర్యో పాసన, మౌన వ్రతం.

Virgo

ఆదాయము - 2
వ్యయము - 11

కన్య రాశి

రాజ్యపూజ్యం - 4
అవమానం - 7

ఉత్తర 2,3,4, హస్త 1,2,3,4, చిత్ర 1,2 పాదాలు, టో,పా, ఫ, పి, పూ,షం, క్షే, ణా, ఠా. అనే అక్షరమలు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	సప్తమ	కొద్ది అనుకూలత,కుటుంబ సౌఖ్యం తక్కువ
	మేష	ఆపై సంవత్సరమంతా	అష్టమం	అనారోగ్యం, మనోవేదన, అనుకోని పరిస్థితులలో చిక్కుకొనుట
శని	కుంభం	సంవత్సరమంతా	షష్ట	సుఖం,విజయం,ఆరోగ్యం,అప్పులు తీరుట,శత్రు నాశనం
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	అష్టమ/ద్వితీయ	శరీరకష్టం, అశాంతి, త్రిప్పట, విఘ్నాలు, కలహాలు, అవమానం, శత్రుభయం
	మీనం/కన్య	సంవత్సరమంతా	సప్తమ/జన్మ	కలహాలు, ప్రయాణాల వల్ల డబ్బు ఖర్చు, అనుకోని కష్టాలు

విద్యార్థులు శ్రద్ధ గా చదివితేనే మంచి ఫలితం. నిరుద్యోగులు బాగా కష్టపడాలి

ఉత్తర 2,3,4 — **ఆదాయం - 14, వ్యయమ్ - 2, రాజపూజ్యం - 1, అవమానం - 2** — **కందాయం. 2 - 0 - 1** — **సం. ఫలమ్. ధన లాభం**

ఫలితం – బంధుమిత్రుల కలయిక,నూతన గృహ నిర్మాణం,ఆరోగ్యం,ధన లాభం,కొత్త పనులు మొదలు పెడతారు.

నివారణ – రోగులకు సేవ,వరాహ స్తుతి, ఫల పుష్ప దానం.

హస్తః — **ఆదాయం - 11, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 4, అవమానం - 2** — **కందాయం. 5 - 1 - 3** — **సం. ఫలమ్. మానసిక చింత**

ఫలితం – బంధు మిత్రులతో సరదాలు,ప్రయాణాల వల్ల లాభం,గౌరవ మర్యాదలు లభిస్తాయి,గొప్ప వ్యక్తులను కలుస్తారు.

నివారణ – విష్ణు సహస్ర నామ పారాయణ,ఆలయంలో చందన సమర్పణ,గౌరీ స్తోత్రం.

చిత్రా 1,2 — **ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 7, అవమానం - 5** — **కందాయం. 0 - 2 - 0** — **సం. ఫలమ్. రాజ సమ్మానం**

ఫలితం – చేపట్టిన పనులు పూర్తి,ఆకస్మిక ధన లాభం,కుటుంబ సౌఖ్యం,విందు వినోదాలు,పరోపకారం.

నివారణ – సుబ్రహ్మణ్య స్తోత్రాలు,హనుమాన్,గణపతి ఆలయాలలో వెన్న సమర్పణ ,హనుమాన్ చాలీసా.

Libra

ఆదాయము - 14
వ్యయము - 11

తుల రాశి

రాజ్యపూజ్యం - 7
అవమానం - 3



చిత్ర 3,4, స్వాతి 1,2,3,4, విశాఖ 1,2,3 పాదాలు, పే,పో, ప్ర,రా,రీ,శ్రీ,బ్ర,రూ,రే,రో, ద్రో,ద్రౌ,త,తీ,తూ,తే. అనే అక్షరములు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	షష్ఠ	లాభం, సంతోషం, సుఖం
	మేష	ఆపై సంవత్సరమంతా	సప్తమ	కొద్ది అనుకూలత, కుటుంబ సౌఖ్యం తక్కువ
శని	కుంభం	సంవత్సరమంతా	పంచమం	ధననష్టం, అకారణ వివాదాలు, పనుల్లో ఆటంకాలు
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	సప్తమ/జన్మ	కలహాలు, ప్రయాణాల వల్ల డబ్బు ఖర్చు, అనుకోని కష్టాలు
	మీనం/కన్య	సంవత్సరమంతా	షష్ఠ/ద్వాదశ	ఆరోగ్యం, ధన లాభం, పుణ్య కార్యాలు, కార్య సిద్ధి, దైవభక్తి

విద్యార్థులకు మంచి ఫలితాలు. ఆలస్యంగా వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి

చిత్రా 3,4 — ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 7, అవమానం - 5 కందాయం. 0 - 2 - 0 సం. ఫలమ్. రాజ సమ్మానం

ఫలితం - చేపట్టిన పనులు పూర్తి,ఆకస్మిక ధన లాభం,కుటుంబ సౌఖ్యం,విందు వినోదాలు,పరోపకారం.

నివారణ - దేవతా కళ్యాణం,దుంప కూరలు దానం,ఇష్ట దేవాతారాధన.

స్వాతీ — ఆదాయం - 5, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 3, అవమానం - 5 కందాయం. 3 - 0 - 2 సం. ఫలమ్. యుద్ధ భయం

ఫలితం - చేపట్టిన పనులు పూర్తి,ఆకస్మిక ధన లాభం,కుటుంబ సౌఖ్యం,విందు వినోదాలు,పరోపకారం.

నివారణ - లక్ష్మీ నరసింహ స్తోత్రం,కులదేవతారాధన,మొక్కుబడులు చెల్లించుట.

విశాఖా 1,2,3 — ఆదాయం - 14, వ్యయమ్ - 8, రాజపూజ్యం - 6, అవమానం - 5 కందాయం. 6 - 1 - 4 సం. ఫలమ్. అలంకార ప్రాప్తి

ఫలితం - చేపట్టిన పనులు పూర్తి,ఆకస్మిక ధన లాభం,కుటుంబ సౌఖ్యం,విందు వినోదాలు,పరోపకారం.

నివారణ - గురు పూజ,పూర్ణిమ నాడు ఆలయం లో పాలు సమర్పణ,సంకష్ట గణపతి దీక్షా వ్రతం.

Scorpio

వృశ్చిక రాశి

ఆదాయము - 5
వ్యయము - 5

రాజ్యపూజ్యం - 3
అవమానం - 3

విశాఖ 4, అనూరాధ 1,2,3,4, జ్యేష్ఠ 1,2,3,4 పాదాలు, తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ. అనే అక్షరమలు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	పంచమం	మానసిక ఆందోళన, ధనధాన్యాలు, కార్యసిద్ధి
	మేష	ఆపై సంవత్సరమంతా	షష్ఠ	లాభం, సంతోషం, సుఖం
శని	కుంభం	సంవత్సరమంతా	చతుర్ధ	బంధు మిత్ర విరోధం, ధనహాని, విచారం
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	షష్ఠ/ద్వాదశ	ఆరోగ్యం, ధనలాభం, పుణ్యకార్యాలు, కార్యసిద్ధి, దైవభక్తి
	మీనం/కన్య	సంవత్సరమంతా	పంచమ/ఏకాదశ	ఆర్థిక లాభం, అకాల భోజనం, శ్రమ, భోగం, కార్య సిద్ధి

విద్యార్ధులకు ఉన్నత విద్యావకాశాలు . సంవత్సరాంతం లో విదేశీ వ్యవహారాలు అనుకూలం

విశాఖా 4 ఆదాయం - 14, వ్యయమ్ - 8, రాజపూజ్యం - 6, అవమానం - 5 కందాయం. 6 - 1 - 4 సం. ఫలమ్. అలంకార ప్రాప్తి

ఫలితం - నూతన ఆభరణ ప్రాప్తి,ఆకస్మిక ధన లాభం,కీర్తి ప్రతిష్టలు,పరోపకారం,శుభ కార్యక్రమ ప్రయత్నాలు నెరవేరుట.

నివారణ - గోసేవ,పుస్తక దానం,అర్ధనారీశ్వర స్తోత్రం.

అనూరాధా ఆదాయం - 8, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 2, అవమానం - 1 కందాయం. 1 - 2 - 1 సం. ఫలమ్. రోగ భయం

ఫలితం - మానసిక ఆందోళన ,అనవసర ఖర్చులు,వృధా ప్రయాణాలు,బంధు మిత్రులతో వైరం.

నివారణ - ఆంజనేయ స్వామి వారికి సింధూరం,ఎర్రని వస్తువుల సమర్పణ,ఆంజనేయ దండకం.

జ్యేష్ఠా ఆదాయం - 2, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 5, అవమానం - 1 కందాయం. 4 - 0 - 3 సం. ఫలమ్. ఆయుర్వృద్ధి

ఫలితం - వ్యాపార ధన లాభం,శుభవార్తలు వింటారు,స్త్రీలకు విశ్రాంతి అవసరం,ధనలాభం,తోటి వారితో జాగ్రత్తగా ఉండాలి.

నివారణ - శివాలయములకు నిత్యం నడిచి వెళ్ళుట,శని స్తోత్ర పారాయణ,బ్రాహ్మణులకు స్వయం పాకం.

Saggitarius

ఆదాయము - 8
వ్యయము - 11

ధనస్సు రాశి

రాజ్యపూజ్యం - 6
అవమానం - 3



మూల 1,2,3,4, పూర్వాషాఢ 1,2,3,4, ఉత్తరాషాఢ 1 పాదం, యె,యే,యో,బా,బి,బూ,ధా,భా,ఢై,డా,బే. అనే అక్షరములు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం	21 ఏప్రిల్ వరకు	చతుర్థ	శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ
	మేష	ఆపై సంవత్సరమంతా	పంచమ	మానసిక ఆందోళన, ధనధాన్యాలు, కార్యసిద్ధి
శని	కుంభం	సంవత్సరమంతా	తృతీయ	వాహన లాభం, ఋణ విముక్తి, ఆరోగ్యం, శత్రు నాశనం
రాహు/కేతు	మేష/ తుల	30 అక్టోబర్ వరకు	పంచమ/ఏకాదశ	ఆర్థిక లాభం, అకాలభోజనం, శ్రమ, భోగం, కార్య సిద్ధి
	మీనం/కన్య	సంవత్సరమంతా	చతుర్థ/దశమ	స్త్రీమూలక భయం,మానసిక ఆందోళన, లాభ నష్టాల మిశ్రమం

విద్యార్థులకు గుర్తింపు, విద్య లో ఉన్నతి

మూలా ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 1, అవమానం - 4 కందాయం. 7 - 1 - 0 సం. ఫలమ్. ధన లాభం

ఫలితం - వృత్తిలో అభివృద్ధి,కార్య సిద్ధి ,సుఖ సంతోషాలు,కోపం తగ్గించుకోవాలి,కొత్త పనులు వొద్దు.

నివారణ - గణపతి స్తోత్రము,బుధవార ఉపవాసం,విద్యార్థులకు పుస్తక దానం.

పూర్వాషాఢా ఆదాయం - 11, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 4, అవమానం - 4 కందాయం. 2 - 2 - 2 సం. ఫలమ్. మానసిక చింత

ఫలితం - కుటుంబ సౌఖ్యం,కార్య సిద్ధి,ఆరోగ్యం,సూక్ష్మ బుద్ధి.

నివారణ - వృద్ధులను,గోవులను సేవించుట,మహాలక్ష్మీ అష్టకం,మౌన వ్రతం.

ఉత్తరాషాఢా 1 ఆదాయం - 14, వ్యయమ్ - 2, రాజపూజ్యం - 7, అవమానం - 7 కందాయం. 5 - 0 - 4 సం. ఫలమ్. రాజ సమ్మానం

ఫలితం - ఆర్థిక ఇబ్బందులు,వృత్తి ఉద్యోగాల్లో కష్టాలు,ఆరోగ్యం జాగ్రత్త ,అవకాశాలు జారవిడుచుకోవద్దు.

నివారణ - కృత్తికోపవాసం,కార్తికేయ స్తోత్రం,కాలభైరవాష్టకం,మూగ జీవులకూ ఆహారం.

Capricorn

ఆదాయము - 11
వ్యయము - 5

మకర రాశి

రాజ్యపూజ్యం - 2
అవమానం - 6

ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం 1,2,3,4, ధనిష్ట 1,2 పాదాలు, భో,జా,జి,జూ,జే, జో,ఖ,గా,గీ. అనే అక్షరమలు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం మేష	21 ఏప్రిల్ వరకు ఆపై సంవత్సరమంతా	తృతీయ చతుర్ధ	అధిక శ్రమ, బంధు విరోధం, దేహపీడ, ఉద్యోగ భంగం శ్రమ ఎక్కువ ,ఫలితం తక్కువ
శని	కుంభం	సంవత్సరమంతా	ద్వితీయ	అనుకోని కష్టాలు, అకారణ విరోధం, కార్యహాని, ధననష్టం
రాహు/కేతు	మేష/ తుల మీనం/కన్య	30 అక్టోబర్ వరకు సంవత్సరమంతా	చతుర్ధ/దశమ తృతీయ/నవమ	స్త్రీమూలక భయం, మానసిక ఆందోళన, లాభ నష్టాల మిశ్రమం అవమానం, సోదరవిరోధం, తీవ్రవిచారం, ధననష్టం, దైవభక్తి

విద్యార్ధులు పోటీ పరీక్షలకు బాగా శ్రమ పడాలి .

ఉత్తరాషాఢా 2,3,4 ఆదాయం - 14, వ్యయమ్ - 2, రాజపూజ్యం - 7, అవమానం - 7 కందాయం. 5 - 0 - 4 సం. ఫలమ్. రాజ సమ్మానం

ఫలితం - కుటుంబ సౌఖ్యం,బంధు మిత్రుల కలయిక,పేరు ప్రతిష్టలు,కొత్త వాహనాలు.

నివారణ - ఆదివార,మంగళ వార నియమం,కుల దేవతారాధన,సుందరకాండ పారాయణ.

శ్రవణః ఆదాయం - 11, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 3, అవమానం - 7 కందాయం. 0 - 1 - 1 సం. ఫలమ్. అలంకార ప్రాప్తి

ఫలితం - ప్రయాణాలు ఎక్కువ,విదేశీ యానం,ఆరోగ్యం జాగ్రత్త,తీర్ధ యాత్రలు.

నివారణ - శ్రవణోపవాసం,విష్ణు స్తుతి ,ఆలయ దర్శనం,అనాధలకు,రోగులకు సేవ.

శ్రవిష్ఠా 1,2 ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 6, అవమానం - 7 కందాయం. 3 - 2 - 3 సం. ఫలమ్. రోగభయం

ఫలితం - వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధి,ధన లాభం,కుటుంబ సౌఖ్యం,ఇతరుల సహకారం,గౌరవం పెరుగుతుంది.

నివారణ - ఆలయంలలో దీప తైలం సమర్పణ,దేవాలయ శుద్ధి,నిత్యం నడక,హనుమాన్ చాలీసా,నృసింహ స్తుతి.

Aquarius

ఆదాయము - 11
వ్యయము - 5

కుంభ రాశి

రాజ్యపూజ్యం - 5
అవమానం - 6

ధనిష్ట 3,4, శతభిష 1,2,3,4, పూర్వాభాద్ర 1,2,3, పాదాలు, గూ,గే,గో,గౌ,సా,సీ, సు,సే,సో,దా. అనే అక్షరములు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం మేష	21 ఏప్రిల్ వరకు ఆపై సంవత్సరమంతా	ద్వితీయ తృతీయ	కీర్తి,సుఖం, ధనధాన్యాలు, మంచి మాట, ధర్మ కార్యాలు అధిక శ్రమ, బంధు విరోధం, దేహ పీడ, ఉద్యోగ భంగం
శని	కుంభం	సంవత్సరమంతా	జన్మ	గొప్ప భయము, మనస్సుకు కష్టం, రోగ బాధలు, హాని, విరోధం, దుఃఖం
రాహు/కేతు	మేష/ తుల మీనం/కన్య	30 అక్టోబర్ వరకు సంవత్సరమంతా	తృతీయ/నవమ ద్వితీయ/అష్టమ	అవమానం, సోదర విరోధం, తీవ్ర విచారం, ధన నష్టం, దైవ భక్తి శుభం, ఆరోగ్యం, ధనలాభం, కోపం, అనవసర ప్రయాణాలు, శ్రమ

విద్యార్థులకు అనుకూలం. నిర్లక్ష్యం పనికి రాదు

శ్రవిష్ఠా 3,4 ఆదాయం - 2, వ్యయమ్ - 5, రాజపూజ్యం - 6, అవమానం - 7 కందాయం. 3 - 2 - 3 సం. ఫలమ్. రోగభయం

ఫలితం – స్థిరాస్తుల విషయం లో జాగ్రత్త అవసరం,అవకాశాలు కలిసి వస్తాయి,కొత్త పనులు వొద్దు,అనారోగ్యం.

నివారణ – రామ రక్షా స్తోత్రం,గిరి ప్రదక్షిణ, మన్యు సూక్త హెూమం,పక్షులకు ఆహారం.

శతభిషక్ ఆదాయం - 5, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 2, అవమానం - 3 కందాయం. 6 - 0 - 0 సం. ఫలమ్. ఆయుర్వృద్ధి

ఫలితం – ధన లాభం,పాత మిత్రులు కలుస్తారు,అభివృద్ధి ,గౌరవం పెరుగుతుంది,శుభ కార్య ప్రయత్నాలు సఫలం.

నివారణ – నల చరిత్ర పారాయణ, కార్త వీర్యార్జున స్తుతి,పానకం,పాలు వితరణ.

పూర్వపదా 1,2,3 ఆదాయం - 14, వ్యయమ్ - 8, రాజపూజ్యం - 5, అవమానం - 3 కందాయం. 1 - 1 - 2 సం. ఫలమ్. ధన లాభం

ఫలితం – విదేశీ యానం,కుటుంబం లో శుభకార్యాలు,తరచూ ప్రయాణాలు,సహనం మంచిది,కొత్త పనులు మొదలు.

నివారణ – చండీ హెూమం,దుర్గా గణపతి ఆరాధనాలు ,కంచు పాత్రలు దానం.

Pisces

ఆదాయము - 8
వ్యయము - 11

మీన రాశి

రాజ్యపూజ్యం - 1
అవమానం - 2

పూర్వాభాద్ర4, ఉత్తరాభాద్ర 1,2,3,4, రేవతి 1,2,3,4 పాదాలు, ది,దూ,శ్యం,శ,శ్యా,ఝా,థ, దే,దో,చా,చి. అనే అక్షరములు పేర్లు కలవారు.

గ్రహము	రాశి	సంచారం	స్థితి	ఫలితం
గురువు	మీనం మేష	21 ఏప్రిల్ వరకు ఆపై సంవత్సరమంతా	జన్మ ద్వితీయ	రాజ కోపం, మంద బుద్ధి, గొప్ప భయం, కీర్తి నాశనం కీర్తి,సుఖం, ధనధాన్యాలు, మంచి మాట, ధర్మ కార్యాలు
శని	కుంభం	సంవత్సరమంతా	ద్వాదశ	మానవ ఆటంకాలు, హాని, అపకీర్తి, ఆటంకాలు, అనవసరపు ధన నష్టం
రాహు/కేతు	మేష/ తుల మీనం/కన్య	30 అక్టోబర్ వరకు సంవత్సరమంతా	ద్వితీయ/అష్టమ జన్మ/సప్తమ	శుభం, ఆరోగ్యం, ధనలాభం, కోపం, అనవసర ప్రయాణాలు, శ్రమ కుటుంబ కలహాలు, రోగ బాధలు, ధన వ్యయం, కష్టాలు, భయము

విద్యార్థులకు పోటీ పరీక్షలలో విజయం.

పూర్వపదా 4 **ఆదాయం - 14, వ్యయమ్ - 8, రాజపూజ్యం - 5, అవమానం - 3** **కందాయం. 1 - 1 - 2** **సం. ఫలమ్. ధన లాభం**

ఫలితం – ఆకస్మిక ధన లాభం,పనులు వాయిదా వేయవొద్దు,బంధు మిత్రులు గౌరవిస్తారు.

నివారణ – సుదర్శన హోమం,వ్యవసాయంలో సహాయం, గురు దేవతా పూజనం.

ఉ.భాద్రా **ఆదాయం - 8, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 1, అవమానం - 6** **కందాయం. 4 - 2 - 4** **సం. ఫలమ్. మనస్సుకు కష్టం**

ఫలితం – శుభ కార్యాలకు అతి ఖర్చు, మనస్తాపం,స్త్రీ ల వల్ల కష్టం ,మిత్రుల సహకారం.

నివారణ – గిరి ప్రదక్షిణ,విశ్వనాధాష్టకం ,రుద్ర హోమం,అన్న సంతర్పణ.

రేవతీ **ఆదాయం - 2, వ్యయమ్ - 11, రాజపూజ్యం - 4, అవమానం - 6** **కందాయం. 7 - 0 - 1** **సం. ఫలమ్. రాజ సమ్మానం**

ఫలితం – ప్రయాణాల్లో అనుకోని మార్పులు,ఆందోళన,కుటుంబ సౌఖ్యం,స్త్రీ వల్ల ధన లాభం,గొప్ప వ్యక్తుల పరిచయం.

నివారణ – నిత్యం లక్ష్మీ నారాయణ పూజ,వృక్ష సేవ ,అతిధి సేవ.